# తీర్పు అమలు కోసం – <u>NON COMPLIANCE PETETION</u>

సమాచార కమీషన్ ఇచ్చిన తీర్పు ఇటు అధికార యంత్రాంగానికి అటు అప్పీలదారునికి సంతృప్తికరంగా లేకపోతే ఇరు వర్గాల్లో ఎవరైనా హైకోర్టును ఆశ్రయిస్తే కోర్టు ఆదేశాల మేరకు ఫలితం ఉంటుంది. హైకోర్టుకు వెళ్ళకుండా కమీషన్ తీర్పును అమలు చేయకుండా ప్రజా సమాచార అధికారి జాప్యం చేస్తే.. ఏ సమాచార కమీషన్ అయితే ఆ కేసు విచారించారో వారికే తీర్పు అమలు కోరుతూ నాన్ కంప్లెయిన్స్ పిటీషన్ దాఖలు చేయాలి. అప్పుడే సమాచార హక్కు చట్టం ఫలాలు అప్పీలుదారునికి అందుతాయి. ఈ సందర్భంలో మళ్లీ ఫిటీషన్ ఎందుకు వేయాల్సివచ్చిందో, కోరుతున్న పరిష్కారం తదితర సహేతుకమైన కారణాలు, వివరాలు పిటీషన్‌తో పేర్కొనాలి. అప్పీలుకు సంబంధించిన స్వీయ సంతకాలతో కూడిన పత్రాలన్నీ దాఖలు చేయాలి.

# ఆంధ్రప్రదేశ్ సమాచార కమీషన్‌కు ఫిర్యాదు

సమాచార హక్కు చట్టం సెక్షన్ 18 (1) ప్రకారం

ఆంధ్రప్రదేశ్ సమాచార కమీషన్, తేది : ................

సమాచార హక్కు చట్టం – 2005, ........................

చిరునామా :

1. అప్పీలుదారు పేరు : ..............................................................
   పూర్తి చిరునామా : ..............................................................
2. ఎ) ప్రజా సమాచార అధికారి, హోదా : ..............................................................
   చిరునామా : ..............................................................
   బి) మొదటి అప్పిలేట్ అధికారి, హోదా : ..............................................................
   చిరునామా : ..............................................................
3. ఎ) ప్రజా సమాచార అధికారి సమాచారం : ..............................................................
   పంపిన లేఖ వివరాలు : ..............................................................
   బి) మొదటి అప్పిలేట్ అధికారి సమాచారం : ..............................................................
   పంపిన లేఖ వివరాలు : ..............................................................
4. అప్పీలుకు కారణాలు : ..............................................................
   అమలుకాని తీర్పు సంఖ్య
5. ధరఖాస్తు, అప్పీలు దాఖలు చేసిన తేదీలు, రుసుము పోస్టల్ / కొరియర్ రశీదు వివరాలు : ..............................................................
6. కోరుతున్న పరిష్కారం : స.హ.చట్టం సెక్షన్ 7 (6) ప్రకారం కోరిన సమాచారాన్ని ఉచితంగా ఇవ్వమని ఆదేశించగలరు.
7. కోరుతున్న ఇతర వివరాలు : స.హ.చట్టం పట్ల నిర్లక్ష్యం వహించినందుకు స.హ.చట్టం సెక్షన్ 19 (8) (బి), 20 (1), (2)లను అమలు చేయగలరు.

**పైన పేర్కొన్న అంశాలన్నీ యదార్థములని ధృవీకరిస్తున్నాను. ధన్యవాదములతో...**

**జతపరిచిన నకళ్లు :**

**ఫిర్యాది సంతకం**

1. శ్రీ సీపీఐవో, మొదటి అప్పీలేట్ అధికారులకు చేసిన ధరఖాస్తులు, సమాధానాలు.
2. సమాచార కమీషన్‌కు దాఖలు చేసిన అప్పీలు, తీర్పు.

**గమనిక :** అప్పీలు, దానికి జతపరచిన ప్రతీ పేజీపై అప్పీలుదారు సంతకం చేయాలి.